నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
17వ వసంతంలోకి
శనివారం 6 జూలై 2024 పేజీలు 8

## తెలంగాణలో పర్యాటక రంగాన్ని

# అభివృద్ధి చేస్తాం

**మొదటి రోజు స్టడీ టూర్‌లో బాగంగా నల్లమలలో పర్యటించిన మంత్రులు, ఎమ్మెల్యేలు**



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** పులులు, శైవ క్షేత్రాలు, జలపాతాల కు నిలయమైన నల్లమల అటవీ ప్రాంతాన్ని దేశ, విదేశాల పర్యాటకులను రప్పించే దిశగా నల్లమల్లలో ఎకో టూరిజం హబ్ గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో టూరిజాన్ని అభివృద్ధి చేసి రాష్ట్ర ఆర్థిక వనరులను పెంపొందించనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్లలో పర్యాటకరంగం అభివృద్ధికై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని రంగాపూర్ గ్రామంలోని ఉమామహేశ్వర దేవస్థానాన్ని, నిరంజన్ షావలి దర్గాను సందర్శించి దర్శించుకున్నారు అనంతరం అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ గ్రామ శివారు చింతల చెరువు వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు 75 వన మహోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలసి 350 మొక్కలు నాటారు. తదనంతరం నల్లమల్ల అటవీ ప్రాంతంలోని బౌరాపూర్ పెంట వరకు జంగల్ సఫారీ వాహనంలో మంత్రులు ఎమ్మెల్యేల అధ్యయన బృందం పర్యటించి, నల్లమల అటవీ ప్రాంతంలో పలు పర్యాటక ప్రదేశాలను పరిశీలించారు. ఫరహాబాద్ వ్యూ పాయింట్ ను బృందం సభ్యులు సందర్శించారు అక్కడే పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నల్లమల్ల అటవీ ప్రాంతంలో అందమైన ,అత్యంత రమణీయమైన పర్యాటక వనరులు ఉన్నాయని, దేశ విదేశాల పర్యాటకులను నల్లమల్ల ప్రాంతంలో సందర్శించే విధంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి నల్లమల్ల ప్రాంతం ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిసే విధంగా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చెందేలా ప్రతి జిల్లాలో ప్రతి నెలలో సందర్శించి పర్యాటక రంగం కేంద్ర బిందువుగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ కర్తవ్యమని చెప్పారు. టూరిజం అభివృద్ధితోపాటు తెలంగాణ నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుందని మంత్రి స్పష్టం చేశారు తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునే దిశగా రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు కొన్ని దేశాల్లో వనరులు లేకపోయినప్పటికీ పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి అత్యధిక వనరులు ఉన్నాయని, వాటిని ఈ రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకొని పర్యాటక రంగాన్ని మరింతగా బలోపేతం చేసే దిశగా కృషి చేసేందుకే నేడు నల్లమల్లలు స్టడీ టూర్ ను నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పురాతన సంపద, కళ లు ఉన్నాయని వాటిని ఆ దిశగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధితో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తపనతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని మంత్రి తెలిపారు. తెలంగాణలో అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, పురాతన కట్టడాలు ,కొండలు, గుట్టలు, పురాతన గొప్ప దేవాలయాలు, పురాతన కళా సంపద ఉన్నాయని ,పర్యాటకులను రప్పించే ప్రదేశాలు చాలా ఉన్నాయని, పర్యాటక ప్రాంతాల ద్వారా స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, లభిస్తాయని

మిగతా 2లో

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు

# జాగ్రత్త చర్యలు తీసుకోండి

**- ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**





**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్ :** డెంగ్యూ, విష జ్వరాలు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం" డ్రై డే" కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ పట్టణం లోని జగ్జీవన్ రాం నగర్ లో డ్రెన్ లను, ఇంటింటా పరిసరాలను పరిశీలించారు. డ్రైన్ లు మురుగు నీరు ప్రవహించేలా పరిశుభ్రం చేయాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దోమల వృద్ధి చెందకుండా పాగింగ్ ,స్ప్రే నివారణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజలు ఇంటి ఆవరణ లో చెత్త చెదారం రోడ్లపై వేయ వద్దని సూచించారు.మున్సిపల్ చెత్త సేకరణ ఆటో వాహనం వస్తున్నాధా నివాసితులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్లలో ఉన్న కూలర్లు, పూల కుండీలు, టైర్లు కొబ్బరి బోండాలు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఇంటిని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. కమ్యూనిటీ హాల్ ను పరిశీలించారు.కమ్యూనిటీ హాల్ లో లైటింగ్,డోర్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ శానిటేషన్, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేతలు అనుచరగణానికి

# వర్తించని నిబంధనలు

- ◆ సామాన్యులపై జులుం చూపే ఫారెస్ట్ అధికారుల ద్వంద వైఖరి
- ◆ చెంచులకు అడుగడుగునా అడ్డంకులు నేతలకు రెడ్ కార్పెట్







**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని అమ్రాబాద్ నల్లమల్ల టైగర్ ప్రాజెక్టు నిషేధిత ప్రాంతంలోకి మంత్రులు ఎమ్మెల్యేలు వారి అనుచర గణం యదేచ్ఛగా శుక్రవారం మధ్యాహ్నం ప్రవేశించారు. అమ్రాబాద్ టైగర్ ప్రాజెక్టుగా పిలువబడే నల్లమల్ల అడవులలో జూలై 1 నుండి సెప్టెంబర్ 31 వరకు సంతానోత్పత్తి కోసం పులులు జతకట్టే సీజన్ కావడంతో సందర్శకులు ఇతరులు ఎవ్వరు అడవిలోకి ప్రవేశించడాన్ని ఫారెస్ట్ అధికారులు నిషేధించారు అయితే నల్లమలలో పర్యాటక అభివృద్ధి పేరిట రాష్ట్రంలోని ఇద్దరు మంత్రులు దామోదరం రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావులు, ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, వారి అనుచర గణాన్ని ఫారెస్ట్ అధికారులు రెడ్ కార్పెట్ వేసి మరి నల్లమల అడవుల్లోకి తీసుకెళ్లడం పలువురిని ఆశ్చర్యపరుస్తుంది. నల్లమలలో తరతరాలుగా జీవిస్తు న్న చెంచులకు అడుగడు గునా ఆటంకం కలిగించే ఫారెస్ట్ అధికారులు నేతలు అధికారు లు అధికార పార్టీకి చెందిన అనుచర గణానికి రెడ్ కార్పెట్ వేసి



2లో

## వెంకటేశ్వరస్వామి సేవలో డీకే అరుణ

**- మహబూబ్‌నగర్ కాటన్ మిల్ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపి**



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో పాలమూరుప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎంపి డికె అరుణ వేడుకున్నారు. శుక్రవారం ఆమె మహబూబ్ నగర్ పట్టణంలోని కాటన్ మిల్ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో అర్చకులు ఆలయ కోమిటి సభ్యులు మంగళ వాయిధ్యాలు తో సాదరస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఘనంగా సన్మానించి స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు.

# యదేచ్ఛగా అక్రమ మట్టి దందా

- ఆర్డీవోకు ఫిర్యాదు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన తాసిల్దార్ ఉమా





**లింగాల, మేజర్‌న్యూస్:** మండలంలో అక్రమంగా మట్టి తరలింపు యదేచ్ఛగా కొనసాగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. మైనింగ్, రెవెన్యూ శాఖల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా త్రవ్వకాలు చేపడుతున్నారు. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని అంబట్ పల్లి గ్రామ శివారులోని కేసీ తాండ కు వెళ్లే మార్గము లో గల తురకగుట్ట నుంచి కొందరు అక్రమంగా మట్టిని తవ్వుకుని అమ్ముకుంటున్నారు. ప్రభుత్వ అనుమతులు

మిగతా 2లో

## వర్తించని నిబంధనలు

(మొదటిపేజీ తరువాయి)





మరి పులుల అభయ రెండు నెలల్లోకి తీసుకువెళ్లడం స్వ యంగా నిబంధనలను ఉల్లం గించడం కాదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు అమాయకులపై అటవీ నిబంధనల పేరిట కేసులను నమోదు చేసే ఫారెస్ట్ అధికారులు పులులు జతకట్టే సమయం అంటూ నిషేధం విధించిన నాలుగవ రోజే స్వయంగా నిబంధనలు ఉల్లంఘించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అటవీ నిబంధనల చట్టం ప్రకారం నిషేధిత ప్రాంతంలోకి వెళ్లిన మంత్రులు నేతలు వారి అనుచర గణం పై వారిని తీసుకువెళ్లిన అధికారులపై కేసులు ఎందుకు నమోదు చేయకూడదని కూడా ప్రశ్నిస్తున్నారు. పర్యాటక అభివృద్ధిపై దృష్టి పెట్టడం హర్షనియమే అయితే ఇది చట్టానికి లోబడే ఉండాలే తప్ప స్వయంగా ఫారెస్ట్ అధికారులు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు చట్టాన్ని ఉల్లంఘించడం ప్రజలకు ఏం మెసేజ్ ఇస్తున్నట్టు అని కూడా ప్రశ్నిస్తున్నారు.

## అభివృద్ధి చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

తద్వారా రాష్ట్రానికి ఆదాయం కూడా సమకూరుతుందని తెలిపారు. టూరిజం మరియు ఫారెస్ట్ శాఖలు సంయుక్తంగా పీపీపీ పద్ధతి ద్వారా పర్యాటకంగా ఆదాయం పెంచే కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. అడవులను సంరక్షిస్తూ, అడవులలోని అందాలను ప్రకృతి ప్రేమికులు ఆస్వాదించే విధంగా ఆయా ప్రదేశాలను అభివృద్ధిని చేయనున్నట్లు తెలిపారు.

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతంలో అడవులను పచ్చదనాన్ని కాపాడుతూనే తెలంగాణ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్నదే మా సంకల్పమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగం అభివృద్ధి చెందాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు మంత్రుల ఎమ్మెల్యేల బృందం నల్లమల్ల అటవీ ప్రాంతంలో ప్రదేశాలను సందర్శించినట్లు, నల్లమల్ల అడవి ప్రాంతంలో గల బౌరాపూర్ టెంపుల్, పరహాబాద్‌లో వ్యూ పాయింట్ ప్రకృతి ప్రేమికులకు చాలా ఆనందాన్నిస్తుందని, కావున నల్లమల్ల అడవి ప్రాంతం టూరిజం హబ్ గా,టూరిజం డెస్టినేషన్ గా ఉండబోతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, వాకిటి శ్రీహరి, డా. రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్.ఎం. డోబ్రియల్, పర్యాటక పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హొలికేరి, పర్యాటక శాఖ డైరెక్టర్ ఇల త్రిపాఠి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, డిఎఫ్ఓ రోహిత్ గోపిడి, ఇతర అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా అక్రమ మట్టి దందా

(మొదటిపేజీ తరువాయి)

లేకుండానే అక్రమ దందాకు తెరలేపారు. వివరాల్లోకి వెళితే సర్వే నెంబర్ 406 యందు 5-15 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. కొందరు అక్రమార్కులు మట్టి అక్రమ రవాణాకు తెరలేపారు. ఇట్టి భూమి నుంచి మట్టిని జెసిబితో త్రవ్వకాలు చేపట్టి ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నరని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బంగారయ్య సమాచారాన్ని అందిస్తూ ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఆర్డీవో ఆదేశాల మేరకు తహసిల్దార్ ఉమా సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అధికారులు వస్తున్నారని గ్రహించిన అక్రమార్కులు మట్టిని తవ్వుతున్న జెసిబీని తప్పించినట్లు గుర్తించారు. రెండు ట్రాక్టర్లు మాత్రం సంఘటన స్థలం ఉన్నాయి. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల నాయకులు బంగారయ్య మాట్లాడుతూ అక్రమ మట్టి దందాపై సంబంధిత విభాగాల అధికారులు అందరు దృష్టి సారించి కట్టడి చేయాలని లేకపోతే చెరువులు, గుట్టలు, ప్రభుత్వ భూముల్లో లూటీ అవుతుందని అన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు ప్రభుత్వ భూములను కబ్జా చేసుకుని వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అంబటిపల్లి గ్రామానికి మంజూరైన మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల అంబటిపల్లి లో వసతుల లేవని నేపంతో గత ప్రభుత్వం అచ్చంపేటలో నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. అంబటిపల్లి లో మట్టి తవ్వకాలు జరుపుతున్న ఇట్టి భూమి గురుకుల పాఠశాలకు అణువుగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చొరవ తీసుకొని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను అంబటిపల్లికి తరలించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. మట్టి తరలింపు పై ఆర్డిఓ మాధవిని వివరణ కోరగా అక్రమ మట్టి తవ్వకాల జరుపుతున్న సమాచారాన్ని అందుకున్న వెంటనే తాసిల్దార్ ఉమా సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి రెండు ట్రాక్టర్ల తాళం చెవులను స్వాధీన పరుచుకున్నట్టు తెలిపారు. ఇట్టి సంఘటనపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్త చెదారం

## : బ్లీచింగ్ పౌడర్ చల్లించడంలో అధికారుల నిర్లక్ష్యం





**అల్లంపూర్ మేజర్ న్యూస్:** పేరుకే మున్సిపాలిటీగా అల్లంపూర్ మున్సిపాలిటీ ఉన్నది ఈ మున్సిపాలిటీలో అనేక సమస్యలతో తాండవిస్తుంది. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లుగా ఉన్నది. జోగులాంబ గద్వాల జిల్లాలోని అల్లంపూర్ నియోజకవర్గం గా ఉన్న అల్లంపూర్ మున్సిపాలిటీలో 10 వార్డులలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని నెలల క్రితం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించి ప్రజలకు ఇబ్బందులు కలవకుండా సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వయానా జిల్లా కలెక్టర్ సమస్యలపై అధికారులతో అలంపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కలెక్టర్ సమస్యలపై చర్చించిన ఇక్కడి అధికారులు మాత్రం ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని చెప్పవచ్చు. ప్రధానంగా వర్షాకాలం ఉండడంతో మున్సిపాలిటీలోని డ్రైనేజీలలో చెక్కాచెదారం పేరుకుపోవడంతో చిన్నచిన్న దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు మాత్రం చూసి చూడనట్లు డ్రైనేజీని శుభ్రం చేయకపోవడం ఆయా కాలనీలలో బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడంతో రోగాల బారిన పడి ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ కాలువలలో పేరుకుపోయిన చెత్త చెదారంపై అధికారులకు అనేక సందర్భాలలో విన్నవించుకున్న ఎవ్వరు పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు పాలకమండలి ఉన్న ప్రజల సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలోని 10 వార్డులలో డ్రైనేజీ శుభ్రపరచడంలో అధికారులు పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆయా కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పది వార్డులలో పేర్కొన్న డ్రైనేజీని శుభ్రపరచాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## ఆశాలకు కనీస వేతనం అమలు చేయాలి : సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్



**తెల్కపల్లి మేజ న్యూస్ :** తెలకపల్లి ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పి హెచ్ సి లో ఆశాడే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఆశాలకు కనీస వేతనం అమలుతో పాటు ప్రమోషన్లు కల్పించాలని ప్రతి రెండవ తారీఖున వారి అకౌంట్లో జీతాలు వేయాలని ప్రమోషన్ విషయంలో నిర్వహించే పరీక్షను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం జూలై 10 న జాతీయ డిమాండ్స్ డే నిర్వహిస్తున్నామని అన్నారు అధిక సంఖ్యలో ఆశ కార్యకర్తలు పాల్గొని తాలూకా స్థాయిలో జరిగే నేషనల్ డిమాండ్స్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భాను ప్రకాష్ కి పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు గోపాస్ లక్ష్మణ్, హెల్త్ సూపర్వైజర్ ఫసియుద్దీన్, మండల ఆశ కార్యకర్తల నాయకురాలు ఏ పుష్ప, వరలక్ష్మి, మాధవి, కురువమ్మ, జయమ్మ ,కళావతి, స్వప్న, శ్రీలత, అలివేల తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలి : సిపిఎం మండల కార్యదర్శి నరసింహ



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి నరసింహ అన్నారు. శుక్రవారం స్థానిక గాంధీ విగ్రహం దగ్గర సిపిఎం పార్టీ ఆద్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నరసింహ మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు పరిపాలించిన, కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2017 సంవత్సరంలో తీసుకొచ్చిన మైండ్స్ అండ్ మినరల్ ఆక్ట్ సవరణల బిల్లుపై ఆ పార్టీ మౌనం వహించడం జరిగిందని అన్నారు. 2021 వ సంవత్సరంలో హెూల్ బ్లాక్ ల వేలంలో సింగరేణి సంస్థను పాల్గొనకుండా చేశారని విమర్శించారు. నాటినుండి కేంద్ర ప్రభుత్వము సింగరేణి బొగ్గు గనులను ప్రవేట్ సంస్థలకు అప్పజెప్పాలని ప్రయత్నాలు చేసిందని నేడు ఆ బొగ్గు గనులను బహిరంగంగానే వేలంపాట వేయడం జరుగుతోందని దీనివలన రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము బొగ్గు గనుల వేలంపాటను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సిద్దయ్య ఆటో డ్రైవర్లు కమాల్, వసంత్ కుమార్, రవి, గణేష్, గ్రామ ప్రజలు శ్రీనివాసులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డీఐఈవోగా బాధ్యతలు చేపట్టిన రాధ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఖిల్లాపురం ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న రాధ ను డీఐఈవోగా నియమిస్తూ ఇంటర్ విద్య డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్చార్జి డీఐఈవోగా మద్దిలేటి జూన్ 30వ తేదీన పదవీ విరమణ పొందారు. శుక్రవారం రాధ డీఐఈవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డీఐఈవో కార్యాలయ సిబ్బంది డీఐఈవో రాధ కు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఐఈవో కార్యాలయ సిబ్బంది, సూపరింటెండెంట్ నరేష్, జూనియర్ అసిస్టెంట్ ఆనందం, టైపిస్ట్ శివకుమార్, రికార్డు అసిస్టెంట్ అబ్దుల్ రహీం, బాలరాజు లు పాల్గొన్నారు. - డీఐఈవో రాధ ను సన్మానించిన బీజేపీ కౌన్సిలర్ : జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డీఐఈవో రాధను శుక్రవారం 24 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి గజరాజుల తిరుమలేష్ , ఎన్ వై కె ఎస్ వాలంటరీ అభిలాష్ లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థను బలోపేతం చేసి కార్పొరేట్ శక్తులను ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య, నరసింహ పాల్గొన్నారు.

## బిజెపిని నిలువరించే బాధ్యత కమ్యూనిస్టులదే : సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** దేశంలో బిజెపిని నిలువరించాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపైనే ఎక్కువగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ అన్నారు. వనపర్తి సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాల నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలో, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో కాంగ్రెస్ ఉదాసీనత వైఖరి వల్లే బిజెపి బలపడిందన్నారు. మహబూబ్నగర్ ఎంపీ స్థానంలో సీఎం 8 సార్లు పర్యటించినా, కిందిస్థాయి క్యాడర్ నిర్లక్ష్యం కారణంగా 4,500 స్వల్ప ఓట్ల తేడాతో ఆ సీటు కాంగ్రెస్ చేజారటం అందులో భాగమన్నారు. ఆగస్టు 22 ,23 ,24 సిపిఐ రాష్ట్ర పార్టీ నిర్మాణ సభలు జరుగుతాయని, గ్రామ, మండల, జిల్లా నిర్మాణ సభలను అనగా జిల్లా నిర్మాణ సభలను ఆలోగా పూర్తి చేసుకోవాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ పనితీరుపై నివేదిక ఇచ్చారు. గ్రామ మండల జిల్లా నిర్మాణ సభలను త్వరగా పూర్తిచేయలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి కళావతమ్మ, రాబర్ట్, మోష, జే చంద్రయ్య, రమేష్, అబ్రహం, శ్రీరామ్ ,గోపాలకృష్ణ, గోపాల్, ఏ రవీందర్, శ్రీహరి, సీఎన్ శెట్టి, శాంతన్న, బాలరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల పర్యాటకంపై దృష్టి సారించడం హర్షంనియం

### - టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ అడ్వయిజరీ కమిటి మెంబర్ బొజ్జ అమరేందర్‌రెడ్డి



**అచ్చంపేట అర్భన్ మేజర్‌న్యూస్:** నల్లమల ప్రాంతంలో ఎన్నో వనరులు ఉన్నాయని, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ అడ్వయిజరీ కమిటి మెంబర్ బొజ్జ అమరేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును బొజ్జ అమ రేందర్ రెడ్డి ప్రత్యేకంగా కలిశారు. నల్లమలను పర్యాట కంగా తీర్చిదిద్దడానికి ఆలోచన చేయడం గొప్ప విషయ మని, అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ నేతృత్వంలో ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు నల్లమల లో పర్యటన చేయడం శుభసూచకమన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లికి నల్లమల ప్రాంత పరిస్థితులను బొజ్జ అమరేందర్ రెడ్డి వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో నల్లమలను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

## మండల ప్రత్యేకాధికారిగా : డిఆర్డీఓ పిడి



**దామర గిద్ద మేజర్ న్యూస్ :** మండల ప్రత్యేకాధికారి ఉపాధిహామీ డి ఆర్డీఓ పిడి రాజేశ్వరి శుక్రవారం భాద్యతలు తీసుకున్నట్లు ఎంపీడీఓ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు ప్రత్యేకాధికారి కి మండల అధికారులు సన్మంచించారు కార్యక్రమంలో మండల ఎంపి ఓ వేణుగోపాల్ రెడ్డి ఎపి ఓ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సట్టి సత్యమ్మ అంత్యక్రియలో పాల్గొన్న ఏఐసిసి కార్యదర్శి వంశీచంద్ రెడ్డి



**బాలానగర్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ నాయకులు, గుండేడ్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి మాతృమూర్తి సట్టి సత్యమ్మ అంత్యక్రియల్లో కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం సత్యమ్మ పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అనంతరం వంశీచంద్ రెడ్డి సత్యమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, ఓబిసి జిల్లా చైర్మన్ తిరుపతి, దత్తాత్రేయ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదిరమణ రెడ్డి, సాదు వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపేట తహసిల్దారుగా తిలక్ కుమార్ రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల తాసిల్దారుగా తిలక్ కుమార్ రెడ్డి శుక్రవారం నాడు బాధ్యతలు చేపట్టారు ఈయన మదనాపురం తాసిల్దారుగా పనిచేస్తూ ఫుల్ అడిషనల్ చార్జి ( ఎఫ్ఏసి) పదవి బాధ్యతలు చేపట్టారు.

## దేశంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ : ఎబివిపి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాలమూరు జిల్లా కేంద్రంలో పాలమూరు నగర కమిటీని శుక్రవారం ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ ప్రముఖ్ రామచందర్ మాట్లాడుతూ, దేశంలోనే అతిపెద్ద స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఏబీవీపీ అని ఈ సంస్థలో పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్త నిస్వార్థంగా సమాజం కోసం పనిచేస్తూ, విద్యారంగ సమస్యల పట్ల అనేక ఉద్యమాలు చేస్తూ, విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ, సమాజ హితం కోసం దేశ హితం కోసం పనిచేసే సంస్థ ఏబీవీపీ అని సంస్థలో ఎవరికైనా ఒకే స్థానం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజం కోసం పనిచేయాలని కోరారు. అనంతరం పాలమూరు నగర అధ్యక్షులుగా డా.సుదర్శన్ రెడ్డి, పాలమూరు నగర కార్యదర్శిగా శివప్రసాద్ నుఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డా: వేణు, పాలమూరు విభాగ్ కన్వీనర్ నరేష్ తేజ, పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల దశ మార్చే సామర్థ్యం ఒక్క ఉపాధ్యాయులకే ఉంది

### - అందుకే నాకు ఉపాధ్యాయులు అంటే గౌరవ
### - విద్యార్థులు చదువులతో పాటు ఇతర అనేక అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలి
### - రిటైర్డ్ ఐ.ఏ.ఎస్? అదికారి ఎల్. వి. సుబ్రహ్మణ్యం
### - వి.ఐ.పి. సంస్థ ఆద్వర్యంలోప్రభుత్వ పాఠశాలలో చదివిన విధ్యార్థినిలకు అవార్డుల ప్రదానం





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** బాలికలకు విద్యను ప్రోత్సహించాలన్న సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన తెలుగు మీడియం విద్యార్థినిలకు గ్రామీణ భాగస్వామ్య సంస్థ (వి ఐ పి) ఆద్వర్యంలో శుక్రవారం బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. మహబూబ్? నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్? ఫంక్షన్? హాలులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమా నికి మాజీ ఐ.ఏ.ఎస్? అదికారి ఎల్?.వి సుబ్రహ్మణ్యం ముఖ్య అతిదిగా పాల్గొని విద్యార్థినిలకు అవార్డులను అందజేశారు. జిల్లాలోని వివిద ప్రభుత్వ పాఠశాలల్లోని తెలుగు మీడియంలో చదివిన 19 మంది విద్యార్థినిలకు అవారులు లభించాయి. జిల్లాలోని 17 మండలాలకు చెందిన 19 విధ్యార్థినిలకు పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థినిలకు వి.ఐ.పి సంస్థ తరపున మాజీ ఐఏఎస్? అధికారి ఎల్?.వి. సుబ్రహ్మణ్యం ప్రశంసాపత్రంతో పాటు 5 వేల నగదు, 20 వేల బ్యాంక్ డిపాజిట్ లు, జ్ఞాపికల ను అందజేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు పసుపు, కుంకుమ తో కూడిన నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్? అదికారి ఎల్?. వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... సమాజంలో వస్తున్న మార్పులన్నింటికి ప్రధాన కారణం ఉపాధ్యాయులేనని, ఉపాధ్యాయులు తలచుకుంటే విద్యార్థి, దశను మార్చగల సామార్థ్యం వారికే ఉందని, అందుకే నాకు ఉపాధ్యాయులంటే ఎనలేని గౌరం ఉందన్నారు. పుట్టుకతనోతే ఆస్థులు అంతస్థులు లేకపోయినా పుట్టుకతోనే తెలివితేటలు వెంటవస్తాయని, ఆ తెలివితేటలను సరైన పద్దతిలో వాడుకుంటే పైకి వస్తారని, లేకుంటే అక్కడే ఉండి పోతారని ఆయన అన్నారు. బాలికలకు ఇస్తున్న ఈ ప్రోత్సాహక అవార్డులు మహిళా జాతి అభ్యున్నతికి ఇస్తున్న అవార్డుగా తాను బావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు ధర్మాన్ని నిలబెట్టాలని, ధర్మం అంటే మతం కాదని, దర్మం వేరు మతం వేరని, దార్మికమైన సమాజం కోసం ఉపయోగపడేదే ధర్మమని ఎల్?.వి. సుబ్రహ్మణ్యం అన్నారు. విద్యార్థులు తాము చదివే చదువులతో పాటు అనేక అంశాలపై ఆసక్తిని పెంచుకోవాలని, అప్పుడే వారికి సమాజం అవగాహన పెరిగి వారి అభివృద్ధికి తోడ్పాటు నందిస్తుందని ఆయన సూచించారు. 1990 -1992 సంవత్సరాలు మధ్య తాను ఉమ్మడి మహబూబ్?నగర్? జిల్లా కలెక్టర్‌గా కొనసాగానని ఆ సమయంలొ అక్షర కిరణం పేరిట రాత్రివేళల్లో గ్రామాల్లో తిరుగుతూ వయోజన విద్యపై అవగాహన కల్పించేవాళ్లమన్నారు. ఆ సమయంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో అక్ష్యరాశ్యత కేవలం 23 శాతం మాత్రమే ఉండేదని, తాను వందశాతం తీసుకు వచ్చేందుకు కృషి చెయ్యాలని చెప్తుంటే చాలా మంది నవ్వుకునే వారని, కానీ ఇప్పుడు పరిస్థితిలో పూర్తిగా మార్పువచ్చిందని, అందుకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి మార్కులు తెచ్చుకున్న ఈ విద్యార్థినిలు ఉదాహరణ అని అన్నారు. గత 40 సంవత్సరాలుగా వి ఐ. పి సంస్థ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని విద్యార్థినిలను ప్రోత్సహించడం గర్వ కారణమన్నారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినిలకు అవార్డుతో పాటు నగదు, మెరిట్ ధ్రువ పత్రాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ భాగస్వామ్య సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేందర్ స్వామి మాట్లాడుతూ తమ సంస్థ ఆద్వర్యంలో ఇప్పటి వరకు వనపర్తి, నారాయణపేట, మహబూబ్?నగర్ జిల్లాలో కలుపుకుని ఈ విద్యాసంవత్సరానికి గాను 52 మంది విధ్యార్థినిలకు ప్రోత్సాహక అవార్డులు అందించడం జరిగిందని తెలిపారు. 2016 నుంచి 2024 వరకు ఇప్పటి వరకు మొత్తంగా 201 మంది విద్యార్థిణీలకు ఈ అవార్డుల ప్రధానోత్సవం చెయ్యడం జరిగిందన్నారు. ముఖ్యంగా వెనకబడ్డ జిల్లాగా గుర్తింపు పొందిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో చదువుకోవాలని పట్టుదల ఉన్నా.. కొన్ని కారణాల వల్ల బాలికలు విద్యకు దూరమౌతున్నారని, వారిలో ప్రతిభ ఉన్నా విద్యార్థిణీలు కూడా ఉన్నారని, వారు మధ్యలో విద్యను ఆపకూడదన్న ఉద్దేశ్యంతోనే బాలికలకు ప్రోత్సహకంగా అవార్డులను అందిస్తున్నామని కార్యక్రమాన్ని నిర్వాహించిన గ్రామీణ భాగస్వామ్య సంస్థ ( వి. ఐ.పి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేందర్ స్వామి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ టీకేఎస్ శర్మలు తెలిపారు. ఈ ప్రోత్సాహక బహుతులు అందించడం పట్ల ప్రభుత్వ పాఠశాలలో చదివిన తెలుగు మీడియం విద్యార్థినిలు సంతోషం వక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు వర్సిటీ రిజిస్ట్రార్? మధుసూధన్? రెడ్డి, గ్రామీణ భాగస్వామ్య సంస్థ ( వి. ఐ.పి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేందర్ స్వామి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ టీకేఎస్ శర్మ, విద్యార్థినిల తల్లిదండ్రులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, వార్డు మెంబర్ లు పాల్గొన్నారు.

## ధీన్ దాయల్ ఉపాధ్యాయ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటిన బీజేపీ నేతలు



**రేవల్లి మెజరి న్యూస్ :** రేవల్లి మండలం నాగపూర్ గ్రామంలో బిజెపి పార్టీ యొక్క రెండవ జాతీయ అధ్యక్షులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదిన సందర్భంగా కేంద్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు మండల బీజేపీ అధ్యక్షుడు అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పిలుపు మేరకు తమ తల్లి తో కలిసి మొక్కలు నాటడం జరగాలి, తల్లి ప్రేమకు గుర్తుగా మనం శుక్రవారం రోజు మండలం లోని గ్రామాలలో ఉన్న ప్రతి బూతు అధ్యక్షులు వారి వారి కార్యకర్తలతో మొక్కలు నాటడం కార్యక్రమం జరపాలని చెప్పాడు. బిజెపి మండల ఆధ్యక్షుడు అజయ్ గౌడ్ తన తల్లి పేరుపై మొక్కలు నాటడం జరిగింది, మండలం ప్రధాన కార్యదర్శి దూరెడ్డి ప్రతాప్ రెడ్డి, రేవల్లి మండలం మొత్తంలో మొక్కలు నాటి కార్యక్రమం వేగంగా చేపట్టాలని, బిజెపి కేవలం రాజకీయ పార్టీ కాకుండా సామాజిక విషయాల పైన కూడా శ్రద్ధ పెడతానని చెప్పారు. మొక్కలు నాటడం రక్తదానం ఏర్పాటు చేయడం అనేక కార్యక్రమాలు సామాజిక కార్యక్రమాలు తీసుకోవడం బిజెపి కే సాధ్యమని తెలిపారు.

## నీట్ పరీక్షను రద్దు చేయాలి

### - తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముల ప్రవీణ్ రాజ్



**ఐజ మేజర్‌న్యూస్:** అయిజ కేంద్రంలో తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో కర్నూలు రాయచూర్ రహదారిపై నీట్ పరీక్షను రద్దు చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ముల ప్రవీణ్ రాజ్ మాట్లాడుతూ పరీక్షల వ్యవస్థ విశ్వసనీయతను కోల్పోతే విద్యావ్యవస్థ కుప్పకూలుతుందని, ప్రస్తుతం దేశం అదే ఎదుర్కొంటుందని తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముల ప్రవీణ్ రాజ్ పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ తో 23 లక్షల మంది విద్యార్థుల కష్టం వృథా అయిందన్నారు. క్వశ్చర్ పేపర్ అమ్ముకొని, ఏండ్లుగా కష్టపడి చదివిన విద్యార్థులకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నడూ లేని విధంగా 67 మందికి ఫస్ట్ ర్యాంకు, ఒకే సెంటర్ లో 6 మందికి వందశాతం మార్కులు రావడంతో అవకతవకలు జరిగాయని, నీట్ ను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సీబీఐ తో కాకుండా గా సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కొమ్ముల ప్రవీణ్ రాజ్ డిమాండ్ చేశారు.అదేవిధంగా పెపర్ లీక్ కు పూర్తి బాధ్యత ప్రధాని మోడీ గారే వాయించాలని కోరారు.మరియు పేపర్ లీక్ చట్టం ప్రకారం నీట్ పరీక్ష లీక్ కు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా నీట్ పరీక్ష పై విచారణ ముగిసే వరకు నీట్ కౌన్సెలింగ్ వాయిదా వేయాలని కోరుతున్నాం అన్నారు కొమ్ముల ప్రవీణ్ రాజ్. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం గట్టు మండల కన్వీనర్ మోజేష్, తీన్మార్ మల్లన్న టీం మాల్దకల్ మండల కన్వీనర్ నీల నారసింహులు,తీన్మార్ మల్లన్న టీం కెటిదొడ్డి కన్వీనర్ తిరుమలేష్, బి.తిరుమల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనిరుద్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు బక్క బాలయ్య



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని జడ్చర్ల నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అభిమానుల ద్వార ముఖ్యమంత్రిని డిమాండ్ చెద్దామని అందులో మన యంగ్ డైనమిక్ లీడర్ ప్రజల శ్రేయస్సుకోరే మంచి మనసున్న మహారాజు మన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జనంపల్లికి మంత్రి పదవి ఇవ్వాలని సోషల్ మీడియా ద్వారా డిమాండ్ చేద్దామని కాంగ్రెస్ పార్టీ నాయకులు బక్క బాలయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి మంత్రి అయితే మన జడ్చర్ల నియోజక వర్గంతో పాటు పాలమూరు జిల్లా బాగా అభివృద్ధి చెందుతుందని గమనించాలని అన్నారు. మీరు అందరు కుడా మీ వంతుగా పార్టీలకు అతీతంగా సహకరించి మన గొంతు ముఖ్యమంత్రికి వినిపించేటట్టు సోషల్ మీడియా లేదా ఇతర అంశాల ద్వార ప్రమోషన్ చేద్దాం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కోరుకుంటున్నారు అని అన్నారు.

## కూచూరు ఇప్పటూర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏఈ సంతోష్ విద్యుత్ వినియోగదారులకు సరఫరా అంతరాయం ఉంటుంది అని శనివారం ఉదయం11=00 నుండి 02=00 వరకు 33కేవీ కుచూరు సబ్సటేషన్ లో మరమ్మత్తులు జరుగునని ఓ ప్రకటనలో తెలిపారు. కావున కూచుర్ సబ్సటేషన్ మరియు ఇప్పటూరు సబస్టేషన్ పరిధిలో ఉండే కుచూర్, దొడ్డిపల్లి, హన్మాసనపల్లి, ఇప్పటూర్, మల్లారెడ్డిపల్లి, చెన్నారెడ్డిపల్లి, కరూర్ గోవోనిపల్లి గ్రామాలు 11:00 నుండి 2:00 వరకు విద్యుత్ అంతరాయం కలుగును కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

## పంట నమోదు తప్పనిసరి : ఏఈఓ లోకరాజు

**ఐజ మేజర్ న్యూస్ :** వానాకాలం -2024 సంబంధించి పంట నమోదు కార్యక్రమం అయిజ మండలం కేంద్రం లో గత కొన్ని రోజుల నుండి అన్నీ గ్రామాల్లో కొనసాగుతూ ఉన్నది.. అట్టి కార్యక్రమం లో భాగంగా ఉత్తనూరు శివారు లోనీ పంటలను నమోదు చేయడం జరుతుంది అని అలాగే ప్రతి యొక్క రైతు భవిష్యత్తు లో వ్యవసాయ శాఖ పరిధిలో వివిధ పథకాలకు ఈ పంటల నమోదు ముఖ్యం అని స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి అయినటువంటి లోకరాజు తెలపడం జరిగింది. కాబట్టి ప్రతి యొక్క రైతులు ఈ వానాకాలం పంట నమోదుకి సహకరించాలని ఆయన కోరారు.

## చారకొండలో 9న గొర్రెలు, మేకల సంత వేలం

**చారకొండ, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఈనెల 9న ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో గొర్రెలు, మేకల సంత వేలం పాట నిర్వహిస్తున్నట్లు గ్రామ స్పెషల్ అధికారి ఎంపీడీవో ఇసాక్ హుసేన్, పంచాయతీ కార్యదర్శి గణేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనే వారు ఈనెల 8వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు చారకొండ గ్రామపంచాయతీ పేరున డిమాండ్ డ్రాఫ్టు (డీడీ) రూ.50 వేలు చెల్లించి పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని అన్నారు.

## కౌన్సిలర్ జ్యోతి ఔధార్యం



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ జ్యోతి కృష్ణా రెడ్డి ఔధార్యం చాటుకు న్నారు. తన వార్డు పరిధిలోని బాబా నగర్ కాలనీకి చెందిన లలిత అనే మహిళ అనారోగ్యంతో మరణించడంతో మృతురాలి కుటుంబాన్ని కౌన్సిలర్ బి.జ్యోతి కృష్ణారెడ్డి పరామర్శించారు. అంత్యక్రియల ఖర్చు కోసం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## వీరభద్రేశ్వర ఆలయంలో మొక్కలు నాటిన ఎంపీడీఓ శ్రీధర్



**దామర గిద్ద మేజర్ న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఉదయం 11 గంటలకు శ్రీవీర భద్రేశ్వర ఆలయ ఆవరణలో ఎంపీడీఓ శ్రీధర్ ఆలయ కమిటి అధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో మొక్కలను నా జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీఓ జయమ్మ పంచాయతీ కార్యదర్శి మాజీ సర్పంచ్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

### రాజాపూర్ మండల మొదటి ఎంపీపీగా

# ప్రజాసేవ చేసే భాగ్యం కలిగినందుకు సంతోషిస్తున్నా

- పదవి ఉన్నా.. లేకున్నా ప్రజాసేవకే అధిక ప్రాధాన్యత
- మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, డీసీఎంఎస్ ప్రభాకర్ రెడ్డి కృషి వల్ల ఎంపీపీగా మండల అభివృద్ధికి కృషి చేశా
- అభివృద్ధికి సహకరించిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు
- సూర్య ప్రతినిధితో ఎంపీపీ సుశీల రమేష్ నాయక్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** పదవి ఉన్నా.. లేకున్నా ప్రజాసేవకే అంకితమని, మండల అధికారులు, తోటి ప్రజా ప్రతినిధుల సహకారంతో రాజాపూర్ మండల మొదటి ఎంపీపీగా అభివృద్ధికి కృషి చేశానని.. రాజాపూర్ మండల తాజా మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ అన్నారు. తన ఎంపీపీ పదవీకాలం ముగియడంతో శుక్రవారం సూర్య దినపత్రిక ప్రతినిధి నిర్వహించిన ఇంటర్వ్యూలో ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ మాట్లాడుతూ గత మాజీ మంత్రివర్యులు, తాజా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి కృషి వల్ల ఎంపీపీ అయ్యానని, తిరుమలాపూర్ ఎంపీటీసీగా గెలిచిన తనను ఎంపీపీ అయ్యేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఎంపీపీగా కొనసాగుతున్న తనను అభివృద్ధి విషయంలో ప్రోత్సహించి.. సహకరించిన జిల్లాస్థాయి, మండల స్థాయి అన్ని శాఖల అధికారులకు, జడ్పిటిసి, ఎంపీటీసీ, తాజా మాజీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లకు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ... ఎంపీపీగా తాను చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసిన పాత్రికేయులకు ప్రత్యేక అభినందనలు అని పేర్కొన్నారు. తన పదవి కాలంలో ఓ అధికారిని కాని, ఓ ప్రజా ప్రతినిధిని కానీ, నాయకుడిని కానీ కించపరచడం కానీ, దూషించినట్టు వ్యవహరించలేదని. ఐదు సంవత్సరాల పాటు తన పదవీకాలంలో ముందుండి తెలియని విషయాలను తెలియపరిచి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇక అభివృద్ధి విషయానికి వస్తే గత సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలైన పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదిక, డంపింగ్ యార్డులు, ఆయా గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు, పలు గ్రామాల్లో 70 లక్షలకు పైగా నిధులతో అంతర్గత మురుగునీటి కాలువల ఏర్పాటు, రాజాపూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో అదనపు గదుల నిర్మాణం, మండల కేంద్రంలో పలు కుల సంఘాల భవనాల ఏర్పాటుకు మండల ప్రజా ప్రతినిధుల సహకారంతో తన హయాంలో కృషి చేసినట్లు తెలిపారు. ఇక రాజకీయపరంగా 2014 సంవత్సరంలో ఉమ్మడి బాలానగర్ మండలంలో కూడా తిరుమలాపూర్ ఎంపీటీసీగా సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పై 300 ఓట్ల పైచిలుకు మెజార్టీతో గెలుపొందానని, గత ఎన్నికల్లో కూడా తిరుమలాపూర్ ఎంపీటీసీగా 100 ఓట్లకు పైగా మెజార్టీ సాధించి రాజాపూర్ ఎంపీపీగా కొనసాగినట్లు తెలిపారు. ప్రస్తుతం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఎంపీపీ, జడ్పిటిసి లేదా మండల స్థాయిలో ఏ అవకాశం వచ్చినా మాజీ మంత్రివర్యులు డాక్టర్ లక్ష్మారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో సద్వినియోగం చేసుకుంటానని తాజా మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# మోటార్ బైక్ సైలెన్సర్ మారిస్తే క్రిమినల్ చర్య

### - మహబూబ్నగర్ ట్రాఫిక్ సిఐ శ్రీనివాసులు





**పాలమూరు మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహనాలకు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లు మారుస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని మహబూబ్నగర్ ట్రాఫిక్ సిఐ శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పలు మోటార్ బైకులను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను ఏర్పాటు చేయడం చట్ట రిత్యా నేరం అన్నారు. శబ్ద కాలుష్య నియంత్రణ, ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేస్తున్నామన్నారు. కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే. వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే వాహనదారులకు ఆర్టీఐ ద్వారా 3 నెలలు లైసెన్సు రద్దు చేసి వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు.

# విద్యార్థులు శాస్త్రసాంకేతికతను వినియోగించాలి



**మహాబుబ్‌నగర్ మేజర్ న్యూస్ :** శుక్రవారం జిల్లాలోని 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో స్టెమ్ ల్యాబ్ లను ప్యారంభించారు. ఈ కార్యక్రమంలో వెరిజాన్ కంపెనీ ప్రతినిధులు ప్రసాద్, వైష్ణవి మరియు భూమి ఫౌండేషన్ ప్రతినిధులు భాను, విద్యాశాఖ సిఎంఓ బాలుయాదవ్, ఏఎమ్ఓ దుంకుడు శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి బి.శ్రీనివాసులు, హెడ్మాస్టర్లు విజయ్ కుమార్, హేమచంద్రుడు, నాగ్యనాయక్, కృష్ణయ్య తదితరులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటగా మహబూబ్ నగర్ జిల్లాలో స్టెమ్ ల్యాబ్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చామని, వీటిని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలని అన్నారు. జిల్లాలో ఈ స్టెమ్ ల్యాబ్స్ ను మరింత ఎక్కువ పాఠశాలలకు అన్వయించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ప్రతి ల్యాబ్ నందు భౌతిక, రసాయన, జీవశాస్త్ర, మాథ్స్ సంబంధిత సబ్జెక్టులకు కావలసిన పరికరాలను, డిజిటల్ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్, కంప్యూటర్స్ ను ఏర్పాటుచేసి ప్రతి ల్యాబ్ కు ఒక ఇన్స్టక్టర్ను నియమించడం జరిగిందని తెలిపారు. ఇందుకు సహకారం అందించిన జిల్లా విద్యాశాఖకు ధన్యవాదాలు తెలియజేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్దారం గ్రామ శివారు లక్ష్మీ తాండకు చెందిన కాట్రవత్ మంగ్లీ (50) అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి ఐదువేల రూపాయలను పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు గ్రామానికి చెందిన కాట్రవత్ మంగ్లీ మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యశిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి రూపాయలను పంపించగా నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు. ఏం రాజు నాయక్, రంజా నాయక్, శంకర్ నాయక్ రేఖా నాయక్ భీమ్లా నాయక్ రాజు హెూనియా నాయక్ తదితరులున్నారు.

## వన మహోత్సవంలో ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి: డీఐఈఓ

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా ఇంటర్ విద్య కార్యాలయం మరియు బాలికల జూనియర్ కళాశాలలో "వన మహోత్సవం" కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా.శ్రీధర్ సుమన్ ప్రకటనలో తెలియజేసారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ఉన్న 15 జూ. కళాశాలల్లో 2500 పైగా మొక్కలు నాటడానికి ఆదేశాలిచ్చినట్లు తెలియజేసారు. శుక్రవారం నాడు స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులతో పాటు వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఐఈఓ మాట్లాడుతూ ప్రతీ సం. జులై మాసంలో నిర్వహించే వన మహోత్సవంలో ప్రతీ ఒక్కరు పాలుపంచుకోవాలని, ప్రతీ ఒక్కరు మొక్కలు నాటడాన్ని ఒక పవిత్ర కార్యంగా చేపట్టాలని అన్నారు. కళాశాలల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది మొక్కలను నాటడమే కాకుండా ప్రతీ రోజు వాటికి నీరందించి ఎదిగే వరకు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలికల జూ. కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహా, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు, విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది సందీప్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు

### - స్వీకరించిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ గడువు జులై 4తో ముగియడంతో నిబంధనల ప్రకారం శుక్రవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి బాధ్యతలను స్వీకరించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఛాంబర్ లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి యాదయ్య సంతకాలు చేయించి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో పరిచయం చేసుకొని సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.2023-24 బడ్జెట్ కేటాయింపులు, ఖర్చు, మిగిలిన బడ్జెట్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో సమావేశం నిర్వహించి అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహిస్తానని తెలియజేశారు. జడ్పి సి. ఈ. ఒ యాదయ్య, డిప్యూటీ సి. ఈ. ఓ రామ మహేశ్వర్ రెడ్డి, కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన కె.నర్సింహారావు



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. శుక్రవారం మండల పరిషత్ నూతన ప్రత్యేక అధికారిగా డి డబ్ల్యుఓ కె.నర్సింహారావు బాధ్యతలు చేపట్టారు. ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం పూర్తయిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారిని నియమించినట్లు ఎంపీడీవో జానయ్య తెలిపారు. ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులకు,ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. అంతకుముందు ప్రత్యేక అధికారి నరసింహారావును ఎంపీడీవో జానయ్య, ఎంపీఓ విజయలక్ష్మి, స్వాగతం పలికి పూల మొక్క ను అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చక్రపాణి, అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకుందాం : ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్



**కృష్ణ మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ తోనే మానవ మనుగడ సాధ్యమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడేబల్లూర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, మొక్కలు నాటి వదిలేయకుండా వాటిని సంరక్షించాలన్ని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, అర్జున్, తిరుమలరావు, రాజన్న, చంద్రశేఖర్, తిమ్మప్ప, విజయలక్ష్మి, నర్మద, భాగ్యమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టారు.. సౌకర్యాలు మరిచారు..

### - అఖిలపక్ష ఐక్యవేదిక





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టారు గాని వారి కనీస సౌకర్యాలు తీర్చడం లేదని మున్సిపాలిటీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారని, పలుసార్లు పలు డిమాండ్లతో వినతి పత్రాలు ఇచ్చిన కూడా ఎలాంటి సౌకర్యాలుకల్పించలేక పోతున్నారని, అక్కడున్న సమస్యల ప్రధానమైనవి రోడ్లు, మంచినీటి సౌకర్యం, వీధిలైట్లు, శానిటేషన్ ఇవి ఏమీ లేకుండా ఇల్లు మాత్రం ఇచ్చి ఉండమంటే ఎలా ఉంటారని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉండే ప్రజలు తమ సమస్యలను ఐక్యవేదికకు ఫోన్ ద్వారా తెలియజేస్తే వెళ్లి పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ నుండి ఫ్రైడే డ్రై డే అంటూ కార్యక్రమాలు చేస్తున్నారు కానీ డబల్ బెడ్ రూమ్ పక్కల నీళ్ల మడుగులు ఉన్నాయని వాటిని కూడా డ్రై చేయాలని, కొత్త పాలకవర్గాలు డబుల్ బెడ్ రూమ్ పై దృష్టి పెట్టాలని, వెంటనే వారి సమస్యలు పరిష్కరించకుంటే ధర్నాలు, రాస్తారోకోలు ప్రకటిస్తామని అఖిలపక్ష ఐక్యవేదిక హెచ్చరిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు ఎస్సీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, దళిత సంఘం రాష్ట్ర నాయకులు గంధం సుమన్, సిపిఎం రాష్ట్ర నాయకులు రాజు, బొడ్డుపల్లి సతీష్, సిపిఐ నాయకులు, డబల్ బెడ్ రూమ్ లో నివాసం ఉండే ప్రజలు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామికి అమావాస్య ప్రత్యేక పూజలు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న తిరుమలయ్య గుట్ట సన్నిధిలో వెలసిన అభయాంజనేయ స్వామికి వనపర్తి జిల్లా బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము కుటుంబ సమేతంగా అమావాస్య సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా భజనలు నిర్వహించారు. అనంతరం పూజకు హాజరైన ఆడపడుచులందరికీ పసుపు కుంకుమ సమర్పించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్బిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ శ్రావణమాసంలో వనపర్తి జిల్లా తిరుమలయ్య గుట్ట పై వెలసిన శ్రీ రంగనాయక స్వామి ని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, ప్రతి నెలలో చివరి శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి కార్యక్రమాలు చేపడుతూ ఉంటారని తెలిపారు. జిల్లాకు సమీపంలో ఉన్న తిరుమలయ్య గుట్టను పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దాలని పట్టణానికి సంబంధించిన బిజెపి నాయకులు పలుమార్లు నియోజకవర్గ నాయకులకు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. వనపర్తి నుండి పెబ్బేరు కు వెళ్లే అటవీ ప్రాంతం మార్గంలో 58 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు 5 గుంటల స్థలాన్ని కేటాయించి అక్కడ పర్యాటక కేంద్రంగా మార్చాలని వారు కోరారు. వనపర్తి నియోజకవర్గ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి , నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు భక్తులు అందరూ కలిసి తిరుమలయ్య గుట్టను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషిగా పాటుపడాలని కోరారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన తూడి బ్రదర్స్



**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ముమ్మాల కిష్టమ్మ మృతి చెందింది. ఈ విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి తెలుపగా, వెంటనే ఎమ్మెల్యే పెద్దమందడి కాంగ్రెస్ సమన్వయకర్త తూడి శ్రీనివాసరెడ్డి కి సమాచారం అందించారు. తక్షణమే స్పందించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి మృతురాలి దహన సంస్కారాల నిమిత్తం తూడి బ్రదర్స్ రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులు తూడి బ్రదర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో మాజీ ఎంపిటిసి రామచంద్ర గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శివరాజ్ ,యూత్ అధ్యక్షుడు రాములు యాదవ్, కోశాధికారి వెంకటేష్, శివరాం, మొగులయ్య, రాము, బాలకృష్ణ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువకులు ఉన్నారు.

## బస్సు పాస్ కౌంటర్ కొనసాగించాలి : కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు

**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూరు చౌరస్తాలో ఉన్న బస్సు పాస్ కౌంటర్ ను యధావిధిగా కొనసాగించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు కోరారు. అల్లంపూర్ చౌరస్తాలో గతంలో ఏర్పాటుచేసిన బస్సు పాస్ కౌంటర్ గత కొన్ని రోజులుగా తెరవడం లేదని తెలిసి బస్ పాస్ కౌంటర్ ను కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాజు సందర్శించారు కౌంటర్ తెరవకపోవడంతో ఆర్టీసీ డిఎం కు ఫోన్ ద్వారా తెలపడం జరిగిందని డిఎం గారు మాట్లాడుతూ కౌంటర్లో మెకానిక్ ఉంటాడు అతనికి ఇస్తే గద్వాలకు తెచ్చి పాసులు తెచ్చిస్తారని అన్నారని తెలిపారు. అమ్మాయిలకు ఉచిత బస్సు సౌకర్యం ఉందని పాసులు ఇచ్చే కౌంటరు నే తీసివేయడం సరికాదని అల్లంపూరు చౌరస్తా నుండి లింగనవాయి కోనేరు బుక్కపురం గుందిమల్ల బైరంపల్లి అల్లంపూర్ మీదుగా కాలేజీ విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సు నడుపుతున్నదని తెలిపారు కానీ బస్సు పాసులు ఇచ్చే కౌంటర్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు అల్లంపూర్ చౌరస్తాలో ఉన్న ఇంటర్ డిగ్రీ కాలేజీలకు అలంపూరు ఉండవెల్లి మాటపాడు మండలాల నుండి విద్యార్థులు వస్తున్నారని వారికి బస్సు పాసులు సరైన సమయంలో అందగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు బస్సు పాసు కావాలంటే గద్వాల జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు వికలాంగులు బస్సు పాస్ రెన్నువల్ చేసుకోవాలన్న గద్వాలకే పోవాల్సిన పరిస్థితి వచ్చిందని కావున గతంలో అల్లంపూర్ చౌరస్తాలోనే కొనసాగిన బస్సు కౌంటర్ యధావిధిగా కొనసాగించాలని లేనియెడల విద్యార్థులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### - జిల్లా సహాయ మలేరియా అధికారి కుమారస్వామి



**మదనాపురం, మేజర్ న్యూస్ :** వర్షాకాలంలో దోమల నుండి వచ్చే మలేరియా, చికెన్గున్యా ,డెంగ్యూ, ఫైలేరియా, మెదడు వాపు వంటి సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా సహాయ మలేరియా అధికారి కుమారస్వామి పేర్కొన్నారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా మదనాపురం పీహెచ్సీ పరిధిలోని రామన్ పాడు గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి లార్వాలు ఉన్న ఇండ్లను గుర్తించి వాటిని రిమూవ్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడే గా నిర్వహించి ఇంటి పరిసరాల చుట్టు నీరు నిలువ ఉండకుండా ఈగలు, దోమలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ప్రతిరోజు మంచి నీటిని కాచి చల్లార్చుకొని వడపోసుకొని తాగాలని , అదేవిధంగా దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్త పడాలని దోమతెరలు వాడాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సీ సూపర్వైజర్ ప్రమీలమ్మ, పంచాయతీ కార్యదర్శి, శిరీష, ఏఎన్ఎం, జిల్లా ఏఎల్ వో టీం సభ్యులుమహిళలు. ఆశా వర్కర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేపర్ లీకేజీ పై సమగ్ర విచారణ జరిపించాలని అడిగితే అక్రమ అరెస్టులా...? : జె.ఎన్ దేవదానం



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** నీట్ నెట్ పేపర్ లీకేజీలను రద్దు చేయాలని దీనిపై సమగ్ర విచారణ సుప్రీంకోర్టు జడ్జి జరిపించాలని పోరాడుతున్న జిల్లా పిడిఎస్ ప్రధాన కార్యదర్శి సీతారాంను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం, తగదని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథ మాస్ లైన్ మండల కార్యదర్శి జే ఎన్. దేవదానం అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ ) సంస్థను రద్దు చేయాలని, లీకేజీలపై స్పందించని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, 24 లక్షల మంది నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని, నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలని డిమాండ్ చేస్తూ పోరాడుతున్న పిడిఎస్ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం ను ఆక్రమంగా పోలీసులు అరెస్టు చేసి చిన్న చింతకుంట పోలీస్ స్టేషన్ తరలించడానికి జెఎన్ దేవధానం సిపిఐ ఎంఎల్ (ప్రజాపంథా)మాస్ లైన్ మండల కార్యదర్శి తీవ్రంగా ఖండిస్తూ అన్యాయాలపై ప్రశ్నించి పోరాడే వారిపై ప్రభుత్వం నిర్బంధాన్ని ఆపాలని తక్షణమే విడుదల చేయాలని ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకల్ని బంధిస్తారా అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు దేశంలో ప్రజాస్వామ్యని, ప్రజాస్వామ్య విలువలను రోజురోజుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనగతొక్కుతున్నన్నారు.

## అక్రమ అరెస్టులు మానుకొని రిటర్మెంట్ బెనిఫిట్ పెంచాలి




**మాగనూరు మేజర్ న్యూస్ :** అంగన్వాడీలకు రెండు లక్షల రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని ఉద్యమిస్తుంటే ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు విమర్శించారు . పోలీసుల చేత చలో కొడంగల్లో సీఎం ఇంటి ముట్టడి కార్యక్రమంలో భాగంగా బయల్దేరిన యూనియన్ నాయకుల ఇండ్లలకు వెళ్లి అక్రమ ఆరెస్టులు చేస్తున్న ప్రభుత్వం వైఖరిని ఖండించాలి. 40 సంవత్సరాలు ఐసిడిఎస్ లో బడుగు బలహీన వర్గాలకు సేవలందించిన అంగన్వాడీలకు అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ అందిస్తూ అగౌరవపరుస్తున్నారు అని విమర్శించారు. అంగన్వాడీల పోరాటంపై ప్రభుత్వం నిర్బంధాన్ని వెంటనే ఆపి రిటైర్మెంట్ అవుతున్న అంగన్వాడీలకు గౌరవపదంగా ఇంటికి వెళ్లేందుకు గత ప్రభుత్వం ఒప్పందము మేరకు పదవీ విరమణ బెనిఫిట్ కనీసం 2 లక్షలు కల్పించాలని అన్నారు. రిటైర్మెంట్ అవుతున్న వారికి వేతనంలో సగం పెన్షన్ రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ శోభ తులసి జగదీశ్వరి మహేశ్వరి ముద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దైవ సన్నిధికి వెలువస్తుండగా గోర రోడ్డు ప్రమాదం - నవ దంపతులకు తీవ్ర గాయాలు





**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ పట్టణం పాత పోలీస్ స్టేషన్ దగ్గరలో గల ఇద్దరు దంపతులు బైక్ మీద ఉరుకుందా పుణ్య క్షేత్రానికి వెళ్లి వస్తుండగా నాగలదిన్నెకు సమీపంలో గల గంగవరం గ్రామం స్టేజ్ దగ్గర గ్రామంలో నుండి ట్రాక్టర్ అతి స్పీడ్ గా వచ్చి రోడ్డుపై వెళ్తున్న ఇద్దరు దంపతులను బైక్ను గుద్దగా భర్తకు కాలు చేయి విరిగి కాలు ఏముక బయటపడ్డది, భార్యకు కూడా మోకాలు తొడ ఎముక విరిగి ప్రమాదస్థితిలో అత్యంత దారుణంగా గాయపడడం జరిగింది. ట్రాక్టర్ గుద్దిన వారు ఘటన స్థలం నుండి పారిపోయి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ట్రాక్టర్ యజమాని కూడా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నా వైనం రోడ్డుపై వెళ్తున్న ఐజ మండలానికి చెందిన కొంతమంది రక్షించి సమాచారం ఇచ్చి ఎమ్మిగనూరు హాస్పిటల్ తరలించడం జరిగింది.

## నేడు చట్టలపై అవగాహన సదస్సు



**మద్దూరు మేజర్ న్యూస్ :** నేడు (శనివారము) ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయము నందు గల సమావేశపు హాలులో చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమము ఉన్నదని గౌరవ నారయణ పేట జిల్లా జడ్జి హాజరు కానున్నారని, కావున ఉమ్మడి మద్దూరు మండల ప్రజలు హాజరు కావాలని ఎంపీడీవో జయరాములు ఒక ప్రకటన తెలిపారు.

## ఉపాధ్యాయుల బదిలీ పదోన్నతుల్లో జరిగిన తప్పిదాలను సవరించాలి

### - ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల్లో జరిగిన తప్పిదాలను వెంటనే సవరించాలని, బదిలీ అయిన ఎస్జీ టీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని యూపీఎస్సీ ( ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి) స్టీరింగ్ కమిటీ నాయకులు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ రవికుమార్, వెంకటేశ్వర్లు,నవీన్, మహమూద్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలుగు పండిట్ లకు ఇచ్చిన అప్గ్రేడ్ పదోన్నతి లో ఒక వికలాంగ ఉపాధ్యాయురాలికి పదోన్నతి రాకుండా అన్యాయం చేశారని తెలిపారు. లిస్ట్ తయారీలోనూ అవకతవకలు జరిగాయని,మిగిలి పోయిన గ్రేడ్ 2 పండితులకు బదిలీలకు సంబంధించి ఖాళీలను చూయించపోవడం సరైంది కాదన్నారు.భార్యాభర్తలు ఒకే దగ్గర పోస్టింగ్ తీసుకోవాలనే నిబంధనలు పాటించలేదని తెలిపారు. గతంలో అక్రమంగా స్పౌజ్ కేటగిరిని ఉపయోగించుకున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. అన్ని సబ్జెక్టులకు సంబంధించి క్యాడర్ స్ట్రెంత్ ను పనిచేస్తున్న ఉపాధ్యాయుల సంఖ్యను, ఖాళీలను, ఎస్సీ ఎస్టీ,వికలాంగుల రిజర్వేషన్ అడిక్వసి సంఖ్యను ప్రదర్శించలేదని తెలిపారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని లేదంటే ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( యూపీఎస్సీ )ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

## ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టాలి – జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి





**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** పోలీస్ స్టేషన్ కు వచ్చే భాధితులకు సత్వర న్యాయం అందేలా , ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి బాధ్యతగా వ్యవహారించా లని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి సూచించారు. శుక్రవారం వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించారు. కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు . పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. పలు కేసుల వివరాలను గురించి ఎస్సై జయన్న, రామరాజు లను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది అందరూ కూడా వర్టికల్స్ వారీగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రిసెప్షన్ వర్టికల్ రికార్డును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నందు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. ఎప్పటికప్పుడు రోజువారి పురోగతి సీసీటీఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, ఏ ఎస్ ఐ లు, హెడ్ కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో షీటీమ్స్‌తో మహిళలకు, బాలికలకు, విద్యార్థినిలకు భరోసా

### - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లాలో మహిళలు, విద్యార్థినిలు ఎవరైనా వేధింపులకు గురైన ర్యాగింగ్ ఈవ్ టీజింగ్ చేసిన వెంటనే జిల్లా షి టీమ్ పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్ పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ మొదలగు వాటి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది, ప్రతి కళాశాలలో స్టూడెంట్స్, లెక్చరర్స్ తో కలిసి యాంటీ ర్యాగింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ... షీ టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తాయని తెలిపారు. షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ గురించి తెలియజేస్తూ ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుండి అయిన పిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ స్కానింగ్ పోస్టర్స్ ను జిల్లాలో బస్ లలో, బస్ స్టాండ్ లలో, సినిమా హల్ లు, స్కూల్స్, కళాశాలలు, ఇతర ముఖ్యమైన, రద్దీ ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని జిల్లాలో ఎవరైనా బాధిత మహిళలు షీటీమ్ కు పిర్యాదు చేయదలుచుకున్నప్పుడు ముందుగానే తమ మొబైల్ నందు క్యూఆర్ కోడ్ స్కానర్ ను కలిగి ఉండాలని తమ ఫోన్ తో పోస్టర్ పై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా %ట్ప్రజూం://నతీ.ంజూశ్రీఅషెవ.న్రశీజ.ఱఅ% అనే లింక్ వస్తుంది దీనిని క్లిక్ చేయగానే పిర్యాదు ఫోరం ఓపెన్ అవుతుంది. అందులోని పేరు, లొకేషన్ తదితర వివరాలను పూరించిగానే జిల్లా పోలీస్ కార్యాలయంలో షీటీమ్ సాఫ్టువేర్ విభాగానికి చేరుతుంది. అక్కడ నిరంతరం పర్యవేక్షించే సిబ్బంది ఎప్పటి కప్పుడు ఆన్లైన్ లో వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆ లొకేషన్ కు దగ్గరలో ఉన్న పోలీస్ అధికారులకు ఫార్వర్డ్ చేయడం ద్వారా సంబంధిత అధికారులు లొకేషన్ కు చేరుకొని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు షీటీంకు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలను ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712670398 లకు ఫోన్ చేసి పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

## నేటి నుండి ఆషాఢమాసం ప్రారంభం : ఆషాఢమాసం విశిష్టత

**ధరూర్ మేజర్ న్యూస్:** ఆషాఢమాసాన్ని శూన్యమాసం అన్నారు. అందువల్ల వివాహాది శుభకార్యాలు చేయరు. కానీ ఈ మాసంలో అనేక పర్వదినాలు ఉన్నాయి. ఆషాఢ శుద్ధ ఏకాదశి విష్ణు ఆరాధనకు అత్యంత ముఖ్యమైన తిథి. దీనికి తొలి ఏకాదశి అని పేరు. ఇక్కడి నుంచి ఇక ప్రతి వారానికి , ప్రతి 15 రోజులకొకసారైనా ఏదో ఒక పండుగ, వ్రతం, పూజ ఉంటుంది. తొలి ఏకాదశి నుంచి "చాతుర్మాస్య వ్రతం" ప్రారంభిస్తారు.దక్షిణాయనం ప్రారంభమయ్యేది ఈ మాసంలోనే. ఆషాడమాసంలో అందరు గోరింటాకు తప్పక పెట్టుకోవాలని ఆయుర్వేద శాస్త్రజ్ఞులు చెప్తారు. ఆషాఢ పూర్ణిమే గురు పూర్ణిమ. వ్యక్తికి జ్ఞానజ్యోతిని చూపినవాడుగురువైతే, లోకానికి జ్ఞానరాశిని అందించిన మహానుభావుడు వేదవ్యాసుడు. గురు పూర్ణిమ రోజున వేదవ్యాస మహర్షిని తమ గురువులలో చూసి వారిని ఆరాధిస్తారు. తెలంగాణలో గ్రామదేవతలకు ప్రతి ఇంటి నుంచి వైభవంగా నివేదన(బోనం) తీసుకెళ్ళి అర్పించి బోనాలు మొదలయ్యేది ఆషాఢంలోనే సమస్త జగత్తుకు పరిపాలకుడైన పూరి జగన్నాధుడి రథ యాత్ర జరిగేది కూడా ఈ మాసంలోనే అమ్మలుగన్న అమ్మ, ముగ్గురమ్మ మూలపుటమ్మ జగజ్జననీ సకల జీవులకు ఆహారం అందించిన శాకంబరీ దేవిగా దేశమంతటా దర్శనమిచ్చేది ఆషాఢంలోనే. ఈ మాసంలో శాకంబరీ నవరాత్రులు కూడా చేస్తారు. వైఖానస సంహిత ప్రకారం ఈ మాసంలో సప్తమాతృకలు, మహిషాసుర మర్దిని, దుర్గా దేవిని, భైరవ, వరహా, నారసింహుల యొక్క ఆరాధన తప్పక చేయాలి. కొత్తగాపెళ్ళైన వధువును పుట్టింటికి తీసుకువెళ్ళేది ఆషాఢ మాసంలోనే. ఆషాఢమాసంలో కొత్తగా పెళ్ళైన దంపతులను దూరంగా ఉంచుతారు. అమ్మాయిని పుట్టింటికి తీసుకువెళతారు. ఆషాఢమాసంలో స్త్రీ నెలతప్పితే , 9 నెలల తరువాత అంటే వేసవి కాలంలో(మార్చి నుంచి మే మధ్య కాలంలో) ప్రసవం జరుగుతుంది. సాధారణంగానే మన దేశంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. వేసవిలో మరింత విజృంభిస్తాయి. అప్పుడే పుట్టిన శిశువుకు ఈ వేడివాతావరణం బాగా ఇబ్బంది కలిగిస్తుంది. శిశువు ఆరోగ్యం మీద ప్రభావం చూపిస్తుంది. తల్లి ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. ఇది తల్లీబిడ్డల ఆరోగ్యానికి ఏ మాత్రం శ్రేయస్కరం కాదు. అందుకే ఆషాఢమాసంలో కొత్త దంపతులను దూరంగా ఉంచుతారు. మాతశిశు సంక్షేమమే దేశ సంక్షేమానికి తొలి మెట్టు అన్నది మన పూర్వీకులు ఆలోచన. అందుకే ఈ సంప్రదాయం. ఆషాఢమాసంలో తొలకరి మొదలై వర్షాలు పడతాయి. ఇంట్లో అందరు వ్యవసాయ పనుల మీద పొలానికి వెళ్ళినా , కొత్తగా పెళ్ళైన జంట కలిసి గడపటానికి ఇష్టపడతారు. వ్యవసాయ కుటుంబాల్లో అందరు కలిసి పని చేయకపోతే , చాలా ఇబ్బందులు పడవలసి వస్తుంది. అందుకే కొత్త కోడలిని పుట్టింటికి పంపేస్తారు. కొత్త అల్లుడు అత్తవారింటి గడప తొక్కకూడదన్న సంప్రదాయం కూడా ఇందుకే వచ్చింది.శూన్యమాసం అంటే భయాలను కలిగించేందుకు వచ్చింది కాదు , శాస్త్రీయ కారణాల వల్ల ఆషాడాన్ని శూన్యమాసంగా నిర్ణయించారు పెద్దలు.

# అమావాస్య ప్రత్యేక పూజలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని చంద్రగుండం మఠంలో శుక్రవారం నాడు అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారికి అభిషేకం బిల్వార్చన మంగళహారతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి వనపర్తి నాగర్‌కర్నూల్ జడ్చర్ల హైదరాబాద్ ప్రాంతాల నుండి భక్తులు వచ్చి పూజలు చేశారు పూజారులు విశ్వం, గిరిజ శంకర్ మల్లికార్జున్ శివ చరణ్ లో ఉన్నారు అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా మండల పరిధిలోని బుద్ధారం గండి ఆంజనేయస్వామి దేవాలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించారు పల్లకి సేవ అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# పాఠశాలకు 2 టేబుల్స్ వితరణ : పూర్వ విద్యార్థులు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు 1984 –1985 టెన్త్ క్లాస్ బీటెక్ పూర్వ విద్యార్థుల తరపున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నచింతకుంట విద్యార్థులకు శుక్రవారం సైన్స్ ల్యాబ్ నిమిత్తం 2 టేబుల్స్ పాఠశాల జిహెచ్ఎం మాధవి ఉపాధ్యాయుల ఆద్వర్యంలో పూర్వ విద్యార్థులు వై.బాలేశ్వర్ శెట్టి ,జి.ఫిలోగు 2 టేబుల్స్ లను పాఠశాలకు వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా డి. కృష్ణమాచారి



**మాగనూరు మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా కృష్ణమాచారి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నియమితుల య్యారు. శుక్రవారం నాడు ఆయన బాధ్యతలు స్వీకరించారు.

# బ్లాస్టింగ్ చేస్తే కఠిన చర్యలు : తహసీల్దార్ చెన్న కిష్టన్న, ఎస్సై వీరబాబు





**ఊర్కొండ, మేజర్ న్యూస్:** గుట్టలపై బ్లాస్టింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ చెన్న కిష్టన్న, ఎస్సై వీరబాబులు అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేట శివారులో ఉన్న గుట్టలపై మిషన్ భగీరథ ట్యాంకులు, ఆంజనేయ స్వామి వారి కోనేరు ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులు, కోనేరు చుట్టుపక్కల రాళ్లు కొట్టకూడదని అలా రాళ్లు కొట్టిన వారిపై చట్టమైన పరమైన చర్యలు ఉంటాయని అన్నారు. గుట్టల పైన ఎలాంటి బ్లాస్టింగ్ జరిపిన చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. చేతులతోనే పని చేసుకోవాలని యంత్రాలు వాడితే సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. అనుమతులు లేకుండా గుట్టపై ఎవరు పని చేయరాదని వాహనాల్లో కడిలు తరలిస్తే నిబంధనల మేరకు కేసులు పెడతామని హెచ్చరించారు. వారి వెంట గిర్దావర్ సతీష్ చంద్ర పోలీసు సిబ్బంది విజయకాంత్ మల్లేష్ ఉన్నారు.

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నిరుద్యోగ సమస్యలపై రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న బిజెపి, బీజేవైఎం నాయకులను నవపేట్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేయాలని బీజేపీ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన తమను అరెస్టు చేసినా నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేవరకు పోరాడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు లక్ష్మి నారాయణ శ్రీనివాస్ రామకృష్ణ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



















**అమ్రాబాద్ మేజర్‌న్యూస్ :** ఉద్యోగాల పేరుతో అధికారంలోకి వచ్చి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడుతూ నిరుద్యోగులకు అండగా బిజెవైఎం చేపడుతున్న ఛలో .టి జి ఎస్ సి. భవన్ ముట్టడి వెళుతున్నటువంటి కార్యక్రమాన్ని కి ముందస్తుగా పోలీసులు అరెస్టు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్య తీరే వరకు మా పోరాటం ఆగదని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేసి నిరుద్యోగులను మోసం చేసినటువంటి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గోలి రాజు మండల అధ్యక్షుడు. పగడాల అనిల్. గోలి శివ. నోముల రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.

**అరెస్టులతో విద్యార్థుల ఉద్యమాలను ఆపలేరు – ఏబీవీపీ సురేష్**

**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లో అక్రమ అరెస్టులతో విద్యార్థుల ఉద్యమాలను ఆపలేరని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గద్వాల్ జిల్లా కన్వీనర్ సురేష్ అన్నారు ఈ రోజు ఉ. 5 గంటలకు అక్రమంగా అరెస్టు చేసి ధరూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు పేర్కొన్నారు ప్రభుత్వం మారింది కానీ ప్రభుత్వ తీరు మారలేదు. అక్రమ అరెస్ట్ లు ఆగలేదు. అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేరు దగాపడ్డ ఈ తెలంగాణలో విద్యార్థులను మరియు నిరుద్యోగులను ఇంత నిర్లక్ష్యం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగే వరకు విద్యార్థి లోకం గర్జిస్తుందని హెచ్చరిస్తున్నాం.

***అక్రమ అరెస్టులు మానుకోవాలి : సిఐటియు యూనియన్ జిల్లా కో కన్వీనర్ గోవిందరాజ్***

**మక్తల్ మేజర్ న్యూస్ :** అంగన్వాడీలకు రెండు లక్షల రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని ఉద్యమిస్తుంటే ప్రభుత్వం అక్రమంగా అరెస్టులకు పాల్పడుతుందని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సి.ఐ.టి.యు నారాయణపేట జిల్లా సిఐటియు యూనియన్ కో కన్వీనర్ గోవిందరాజ్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ మంజుల విమర్శించారు పోలీసులు చేత అక్రమంగా అరెస్టులు హేయమైన చర్య అని గోవింద్ రాజ్ అన్నారు. శుక్రవారం రోజు చలో కొడంగల్ సీఎం ఇంటిముందు ధర్నాకు వెళుతుంటే అక్రమ అరెస్టులు చేస్తున్న ప్రభుత్వ వైఖరిని ఖండించాలి. నలభై సంవత్సరాలు ఐసిడిఎస్ లో బడుగు బలహీనవర్గాలకు సేవలందించిన అంగన్వాడీలకు అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ అందిస్తూ అగౌరపరుస్తున్నారు అని వివరించారు. అంగన్వాడీల పోరాటంపై ప్రభుత్వం నిర్బంధాన్ని వెంటనే ఆపి రిటైర్మెంట్ అవుతున్న అంగన్వాడీలకు గౌరవపదంగా ఇంటికి వెళ్లేందుకు గత ప్రభుత్వం ఒప్పందం మేరకు బెనిఫిట్ కనీసం రెండు లక్షలు కల్పించాలని అన్నారు. రిటైర్మెంట్ అవుతున్న వారికి వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని గోవింద్ రాజ్ డిమాండ్ చేశారు.

***బీజేవైఎం నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం శోచనీయం :***

***బీజేవైఎం మండల అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి:***

**దన్వాడ మేజర్ న్యూస్ :** నిరుద్యోగులకు మద్దతుగా ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయాలని, గ్రూప్ 2, గ్రూప్ 3 లలో ఉద్యోగ అవకాశాలను పెంచాలని, మెగా డీఎస్సీ నిర్వహించాలని బీజేవైఎం తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్య క్రమంలో పోలీసులు బీజేవైఎం నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్టులు చేశారు. బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇంతకు ముందున్న తెరాస ప్రభుత్వం ఎలాగైతే నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించిందో ప్రస్తుత కాంగ్రెస్ గవర్నమెంట్ కూడా అదే వైఖరి అవాలంబిస్తుంది. ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన తెలంగాణ నిరుద్యోగులకు అండగా బీజేవైఎం పోరాట ఉద్యమం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు.. బీజేవైఎం ఈ కార్యక్రమం లో ధన్వాడ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, చరణ్ దాస్, చక్రవర్ధన్, రవికుమార్ గౌడ్, హరీష్ కుమార్, ఆకాష్, బాలరాజ్, తదితరులను అక్రమ అరెస్టు చేయడం జరిగింది.

**గండీడ్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం చెందడంతో రాష్ట్ర బీజేవైఎం శాఖ కలెక్టర్ కార్యాలయాల ముట్టడికి పిలుపునివ్వడంతో గండీడ్ మండల బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు నిరుద్యోగులకు బిజెపి తరపున అండగా ఉంటామని అన్నారు. గ్రూప్1 నియామకాల కొరకు నిర్వహించిన పరీక్షలో 1:100 ప్రాతిపదికన తదుపరి పరీక్ష కోసం ఎంపిక చేయాలని, గ్రూప్ 2,గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచి డిసెంబర్ నెలలో పరీక్షలు నిర్వహించాలని,డీఎస్సీ పరీక్షను నిలుపుదల చేసి 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని, పోలీస్ నియమకాలలో జీవో నెంబర్ 46 తో చాలామంది అభ్యర్థులు నష్టపోయారని జీవోను రద్దు చేయాలని అన్నారు.అన్ని నియమకాలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా ప్రభుత్వం చూడాలని అన్నారు.నిరుద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తే బీజేవైఎం తరపున ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని అన్నారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నరహరి రెడ్డి,ఉపాధ్యక్షులు మల్కయ్య, భద్రేశ్వర్,బీజేవైఎం అధ్యక్షులు రవీందర్ బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ ఉన్నారు.

***బీజేపీ ప్రజలకోసం ఎన్ని పోరాటాలకైనా సిద్ధంగా ఉంది***

***బిజెపి నాయకులు రాజుగౌడ్***

**మక్తల్ మేజర్ న్యూస్ :** బీజేవై యం రాష్ట్ర పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని బీజేవైఎం మక్తల్ శాఖ శుక్రవారం రోజు కలెక్టరేట్ ముట్టడికి పిలుపు నిచ్చింది ఈ నేపథ్యంలో పోలీసులు బీజేపీ బీజేవైఎం నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు రాజాగౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ 2,3 పోస్టులను వెంటనే పెంచి తిరిగి నోటిఫికేషన్ ప్రకటించాలని అదేవిధంగా 25వేల పోస్టులలో మెగా డీ.యస్.సి విడుదల చేసి పరీక్షలకు మధ్య సమయాన్ని పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాజు గౌడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాష్ట్రం మొత్తం పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సి వస్తుంది అని ప్రభుత్వానికి తెలిపారు ఈ కార్యక్రమంలో కల్లూరి ఆంజనేయులు, టప్ప శ్రీను, నవీన్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

***ప్రభుత్వం మారినా... నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యమే...***

***ఏబీవీపీ నాయకులు హన్మగల్ల బాల్ రాజ్***

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** నిరుద్యోగుల సమస్యలపైన ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని ఏబీవీపీ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్తున్న తమను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని, ప్రభుత్వం మారింది కానీ, ప్రభుత్వ తీరు మారలేదని ఏబీవీపీ నాయకులు హన్మగల్ల బాలరాజ్ పేర్కొన్నారు. అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేరని, దగాపడ్డ ఈ తెలంగాణలో విద్యార్థులను, నిరుద్యోగులను ఇంత నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగే వరకు విద్యార్థి లోకం గర్జిస్తుందని అన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బిజెపి నాయకులు కర్ణాకర్ రెడ్డి, ఏబీవీపీ నాయకులు హన్మగల్ల బాల్ రాజ్, నరేష్ ఉన్నారు.

## గోవర్ధన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ముఖ్యమంత్రి



**కోస్గి ,మేజర్ న్యూస్:** కోస్గి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చింతల గోవర్ధన్ రెడ్డి పార్థివ దేహం పై పుష్పగుచ్చం ఉంచి ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోస్గి సందర్శించి గోవర్ధన్ రెడ్డి మరణించిన సమాచారం తెలిసి ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు.

## ఐ.టి.ఐ. కోర్సులకు రెండవ విడత దరఖాస్తు ప్రారంభం

**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐ.టి.ఐలలో ప్రవేశానికి రెండవ విడత దరఖాస్తుచేసుకోనుటకు ఈ నెల15 వరకు పొడిగించబడినట్లు , ప్రభుత్వ బాలికల ఐ.టి.ఐ, మహబూబ్ నగర్ మరియు నారాయణపేట జిల్లా కన్వీనర్ కె.వేమారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు. ఐ.టి.ఐ. లలోని కోర్సులకు 01-08-2024 నాటికి 14 సంవత్సరాలు నిండి 10వ తరగతి/8వతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులు ఈ దరఖాస్తునకు అర్హులు అని ఆసక్తి, అర్హత కల విద్యార్థిని విద్యార్థులు https://iti.telangana.gov.in వెబ్ సైట్లో రూపాయిలు 100/- చెల్లించి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేసారు.

## జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ పాలకవర్గాలకు గురువారంతో గడువు ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ విజయేందిర జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తిరిగి ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చేవరకు ప్రత్యేక అధికారిగా కొనసాగడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## శ్రీ కురుమూర్తి స్వామికొండకు భక్తుల తాకిడి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పల్లె ప్రజల ఆరాధ్య దైవం పాలమూరు తిరుపతిగా పేరు గాంచిన శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తులు భారీగా తరలి వచ్చి దర్శించుకున్నారు.శుక్ర వారం అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి ఆటోలు, ట్రాక్టర్లు,ద్విచక్ర వాహనాలపై శ్రీ కురుమన్న కొండకు చేరుకున్నారు. కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు క్యూలైన్లో బారులు తీరి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.శ్రీ లక్ష్మీదేవి అమ్మవార్లను దర్శించుకున్నారు.స్వామి వారి పాదుకులను తాకి భక్తులు పునీతులయ్యారు .భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి.

## ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన వికలాంగుల సంఘం నాయకులు



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లా ఆర్డీవో కి శుక్రవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నుంచి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన 6000 రూపాయల పెన్షన్ అమలు చేయాలని , పురుష వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం ఇవ్వాలని, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ చేయాలని, 2016 వికలాంగుల రక్షణ చట్టం పటిష్ట అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు.వికలాంగుల పెన్షన్కు ఆదాయ పరిమితి విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 17 ఉపసంహరించాలని, ప్రతినెల 5వ తేదీన పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వినతిపత్రం పై ఆర్డీవో స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఈ డిమాండ్లను పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాగర్ కర్నూల్ మండలం నాయకులు ఆనంద్, కుర్మయ్య పాల్గొన్నారు.

# వన మహోత్సవాన్ని దిగ్విజయం చేయండి







**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** మన్ననూర్ చింతల చెరువులో ఎమ్మెల్యేలు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు జమా మొక్కలు, దామోదర రాజనర్సింహ రావి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరితవనాలు ఎంతో అవసరమని, వనాలను పెంచాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 40 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, వాకిటి శ్రీహరి, డా. రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, పీసీసీఎఫ్ ఆర్.ఎం. డోబ్రియల్, పర్యాటక పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హెూళికేరి, పర్యాటక శాఖ డైరెక్టర్ ఇల త్రిపాఠి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, డీఎఫ్ఓ రోహిత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం - ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి



**తెలకపల్లి మేజర్న్యూస్:** తెలకపల్లి ప్రజలు ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వహించవద్దని, ఆరోగ్య సూత్రాలను పాటించి సంపూర్ణంగా ఉండాలని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి గ్రామంలో హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ మలక్ పేట మరియు ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ తుడుకుర్తి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని గ్రామ ప్రజలకు సూచించారు ఈ సీజన్ లో వాతావరణ మార్పుల వలన వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ప్రజల ప్రమత్తంగా ఉండాలని కోరారు. యశోద హాస్పిటల్ మలక్ పేట్ డాక్టర్లు సిబ్బంది సేవలను కొనియాడారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి వి రామకృష్ణ కార్యదర్శి సంపత్ కుమార్. లైన్స్ క్లబ్ అధ్యక్షులు జయకుమార్. హైదరాబాద్ గాంధీ స్మారక నిధి ప్రతినిది, హైదరాబాద్ కలాం ఫౌండేషన్ అధ్యక్షులు బుచ్చన్న హైదరాబాద్. జె.ఎస్ .ఆర్ ఫౌండేషన్ సతీష్ రెడ్డి, కమ్మరెడ్డి పల్లి ఉపసర్పంచ్ జానకిరామ్ రెడ్డి, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 400 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు ఈనెల 15వ తేదీ లోపు పూర్తి చేయాలి

### - జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అమ్మ ఆదర్శ పాఠశాల పనులు జులై 15 లోపల పూర్తి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి పై జిల్లా విద్యా శాఖ అధికారి, ఇంజనీరింగ్ అధికారులు మల్లయ్య, దేశ్యా నాయక్, శ్రీనివాస్, ఏ. ఈ లతో సమీక్ష నిర్వహించారు.ఒక్కో మండలం వారీగా ఒక్కో శాఖ ద్వారా చేపట్టిన మౌలిక సదుపాయాల పనుల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెండు మూడు రోజుల్లో మంచి నీరు, విద్యుత్, ఫ్యాన్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు. డబ్బులు రాలేవు అని పనుల్లో నిర్లక్ష్యం చేయకూడదనీ, పని పూర్తి అయిన వెంటనే పేమెంట్ చేయడం జరుగుతుందన్నారు. పంచాయతీ రాజ్, రోడ్లు భవనాలు, టీజీ ఈ. డబ్లు. ఐ.డి.సి ద్వారా చేపడుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాటశాల కింద 329 పాఠశాలలను ఎంపిక చేసి మరమ్మతులు చేపట్టగా ఇప్పటి వరకు 270 పాఠశాలలు పూర్తి అయ్యాయని మిగిలిన వాటిని గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.జులై, 15 వరకు గడువు ఉందని ఆ లోపల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు పూర్తి కావాలని ఆదేశించారు. జిల్లా విద్యా అధికారి గోవిందరాజులు, పంచాయతీ రాజ్ ఈ. ఈ మల్లయ్య, ఆర్ అండ్ బి ఇంజనీరు దేశ్యా నాయక్, టి.జి. డబ్లు.ఈ ఐ డి.సి అధికారి శ్రీనివాస్, ఏ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీశైలం ఉత్తరముఖ ద్వారమైన ఉమామహేశ్వర స్వామిని శుక్రవారం పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రులకు ఆలయ అధికారులు,పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, వాకిటి శ్రీహరి, డా. రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు. పర్యాటక పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, పురావస్తుశాఖ డైరెక్టర్ భారతి హెూళికేరి, పర్యాటక శాఖ డైరెక్టర్ ఇల త్రిపాఠి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, డిఎఫ్ఓ రోహిత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757